# అనుబంధపు పొరాలు

# అష్షూరు దేశము

ఆధునిక ఇరాక్‌కు ఉత్తర భాగంలో అష్షూరు ఉన్నది, అది టైగ్రిస్ నదీ తీరాన తూర్పుగా జాగ్రోస్ పర్వత శ్రేణిలో నిలిచియున్నది. అష్షూరీయులకు బహు కఠినమైన క్రూరమైన పరిపాలకులన్న పేరుగలదు. ఇలాంటి పేరు వారికెలా వచ్చిందంటే ఇశ్రాయేలీయులతో వారు చేసిన యుద్ధాల మూలంగానని పాత నిబంధన ప్రతులు స్పష్టం చేస్తున్నాయి.

క్రీ.పూ. 1500 మరియు 1100 మధ్య కాలంలో యూఫ్రటీసు నది తూర్పునుండి పశ్చిమాన సుధీర్ఘ ప్రాంతం వరకు అష్షూరు పరిపాలనాధీకముతో విలసిల్లింది. ఎంతో యుద్ధ నైపుణ్యంగల వీరులైన రాజులు అష్షూర్‌నర్సిన్‌పాల్ II (క్రీ.పూ. 883–859) మరియు షాల్‌మానేసెర్ III (క్రీ.పూ. 858–824) అనేక పట్టణాలను పట్టుకొని ఆ రాజులను వారికి కప్పంచెల్లించేవారిగా చేసుకున్నారు. తిగ్లత్పిలేసెరు (క్రీ.పూ. 745–727) అనునతడు ఎంతో పటుతరమైన ప్రభుత్వ పరిపాలనా విధానాన్ని స్థిరపరచడంలో ప్రథముడయ్యాడు.

ప్రభుత్వానికెవరు తిరుగుబాటుచేయకుండునట్లు వారు అనుసరించిన విధానమేమంటే స్థానికంగా నివాసమున్న కుటుంబాలను రాజ్యంలోని మూల ప్రాంతాలకు తరలించి వారి స్థానంలో పరాయివాళ్ళను ఎక్కడో దూరంగా జీవించే పరాయివాళ్ళను నిల్పుచున్నారు. ఒకసారి అష్షూరువారు సమరయను పట్టుకున్నప్పుడు ఇశ్రాయేలులో జరిగిందిదే (2 రాజులు 17:6, 24; చూడు 18:31, 32). రానురాను రాజ్యం పెరిగి పోయింది విస్తరించింది. ఎంతవరకంటె ఐగుప్తు, సిరియా ఇశ్రాయేలు భూభాగం, ఉత్తర అరేబియా, టర్కీ కొంత భాగం మరియు పర్షియా. కాని అష్షూరు వారు అన్ని సరిహద్దులను కాపాడుకోలేక పోయారు, తిరుగుబాటు దారులను ఓడించ లేకపోయారు. క్రీ.పూ. 625లో బబులోను స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నది. తర్వాత మాధీయుల సహకారంతో క్రీ.పూ. 612లో నీనెవేను ధ్వంసం చేసింది.

ఇశ్రాయేలులో ఆఖరి రాజుల పరిపాలనా కాలంలో అష్షూరీయులు బైబిలు చరిత్రలో చోటుచేసుకున్నారు. ఆ సమయంలో ఆమోసు మరియు హోషయ ప్రవక్తలు ఉత్తర ప్రాంతంలోను యెషయా యూదాలోని మరో ప్రాంతంలో ప్రసిద్ధిలోకి వచ్చారు. అవి అప్పుడు ప్రపంచంలో మహా శక్తివంతమైన దేశాలు, ఆ ప్రజలు ఏ సమయంలో ఎవరు వచ్చి దండెత్తుతారో అన్న భయంతో ప్రాణాలు గుప్పెట్లోకి పెట్టుకొని బ్రతికినారు.

యూదా రాజైన ఆహాజుతో యెషయా యిలాగన్నాడు, "యెహోవా ... అష్షూరు రాజును నీమీదికి రప్పించును" (యెషయా 7:17). ఆహాజు రాజు అష్షూరు యొక్క సహాయం కోసం ఎంతో ఆరాటపడినాడు తన శత్రువులతో పోరాడాలంటే అష్షూరు వారి సహకారం తనకు తప్పక కావాలి, దమస్కు రాజులు మరియు సమరయ (ఇశ్రాయేలీయులు) రాజులు శత్రువులుగాయున్నారు; కాని దేవుని వార్తాహారుడు మాత్రం ఆ దినాల్లో ఉన్న మహా శక్తివంతమైన దేశం యూదాను ఓడించి ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకుంటుందని చెప్పాడు. అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరు III యూదాను తన హస్తగతం చేసుకుని తనకు కప్పం చెల్లించే సామంత రాజ్యంగా చేసుకున్నాడు.

సహజంగా తనకు లోబడిన దేశాలతో ఒడంబడికలు చేసుకోవడం అష్షూరుకు పరిపాటి.

ఇక్కడ లోబడియున్న ప్రభుత్వమేదైనా అష్షూరు యొక్క శత్రులతో సంధి సంప్రదింపులు చేసుకున్నట్లు అష్షూరు కనుగొనినట్లయితే లేక వార్షిక పన్ను పంపనట్టయితే అష్షూరీయులు చాకచక్యంతో పరిస్థితులను తారుమారు చేయగలరు. అది కుదరని పక్షంలో ప్రత్యక్షంగా ఒక సైన్యాన్నే వారిమీదకు పంపిస్తారు. ఇక్కడ యూదాకు జరిగిందిదే. ఈ ఒడంబడికను ఆహాజు జాగ్రత్తగా కాపాడుకుంటు వచ్చాడు. కాని అతని కుమారుడు హిజ్కియా – బబులోను రాజైన మెరోదక్బలదానుతో చేయి కలిపి తిరుగుబాటు చేశాడు. దానికి కారణంగా అష్షూరు రాజైన సెరగాను మరణించాడు (క్రీ.పూ. 721–705). ఇక యెషయా సూచించినట్లు కొత్త రాజైన సన్హెరీబు ఆధీనంలో అష్షూరు సైన్యం యూదాను అణచివేసింది. సన్హెరీబుకు సంబంధించిన చరిత్ర గ్రంథాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి: “హిజ్కియాకు సంబంధించిన నలబై ఆరు బలమైన పట్టణాలు పట్టబడినవి, హస్తగతమయ్యాయి. వాటిల్లోనుండి నేను 200,150 మందిని ప్రజలను తీసుకొని వచ్చాను ... (హిజ్కియా) రాజధాని నగరమైన యెరూషలేములో ఒక పంజరంలో బంధించియుంచాను ... నా ప్రభువు యొక్క ఆశ్చర్యకరమైన మహిమ అతణ్ణి ముగ్దుణ్ణి చేసింది ... అతడు 30 తలాంతుల బంగారం 300 తలాంతుల వెండి ... నీనెవేకు పంపించినాడు.” ఆ తర్వాత యెరూషలేము పట్టుకొనబడలేదు మరియు అష్షూరు ద్వారా ఎప్పుడూ దండెత్తబడలేదు.[1]

---

సూచన

[1]Adapted from Pat Alexander, John W. Drane, David Field, and Alan Millard, eds., *Eerdmans' Concise Bible Encyclopedia* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1980), 22-23. (చూడు యెషయా 7:17–25; 2 రాజులు 15:29–16:9; 18:7, 8; 20:12–19; 2 దినవృత్తాంతములు 33:11–13.)

# రాజైన హిజ్కియా జీవితము మరియు కాలము

## (2 రాజులు 18-21; 2 దినవృత్తాంతములు 28-33; యెషయా 36-39)

### రాన్‌డి పైల్

ఆహాజు కుమారుడైన హిజ్కియా యూదాకు రాజైన కాలంలో దేశం ఎంతో అల్లకల్లోలంగా యున్నది. అతని తండ్రి తన్నుతాను ఇశ్రాయేలు, మరియు సిరియాల బారినుండి కాపాడుకోడానికి రాజైన తిగ్లత్పిలేసెరు III తో సంధిచేసుకున్నాడు. అలా విమోచించినందున రాజైన ఆహాజు రాజుకు కప్పం చెల్లించాడు. అష్షూరుకు తలొగ్గినందున ఆహాజు అన్య దేశం యొక్క ఆచారపు వ్యవహారాలను అంగీకరించడం కూడ జరిగింది (2 రాజులు 16).

రాజు గనుక దేవుని మార్గంలో నడిచినట్లయితే యూదాకు విమోచననిస్తానని యెషయా ద్వారా దేవుడు తెలియజేశాడు (యెషయా 7). కాని ఆ విమోచనా సందేశాన్ని పెడచెవిని పెట్టాడు మరియు కన్యకను ప్రసాదిస్తాను అనే సూచన యెషయా 7:14లో ప్రకటింపబడినప్పటికి దాన్ని కూడ తిరస్కరించాడు. తద్వారా దేశానికెన్నో విపత్కర పరిస్థితులెదురైనాయి. ఇక యూదా ప్రజలైతే పూర్తిగా విగ్రహారాధికులైనారు. వారి చుట్టు ప్రక్కలయున్న అన్య దేశాల ఆచార వ్యవహారాల్లో తలమున్కలైనారు.

ఎప్పుడైతే హిజ్కియా రాజ్యానికొచ్చాడో అతడు వెంటనే మతపరమైన పునరుద్ధరణకు పూనుకొన్నాడు. మరలా పురాతన ఆరాధనా అర్పణ పద్ధతికి పరిస్థితులు చేరాయో పునరుద్ధరించబడ్డాయో అప్పుడు యిక అష్షూరుకు పన్ను చెల్లించే అవసరమేలేదని హిజ్కియా నిశ్చయించుకున్నాడు. బహుశ యిది అతడు దేవునియందలి విశ్వాస నిరీక్షణలతో చేసిన నిర్ణయమైనా అయుండాలి లేదా ఆనాటి ఆర్థికపరమైన నిర్ణయం చేసైనావుండాలి. అదేమైనప్పటికి అష్షూరు రాజైన సన్హెరీబు యూదా మీదకు అమాంతంగా దండెత్తడానికి ఈ పరిస్థితులు తొందరచేశాయి (2 రాజులు 18).

హిజ్కియా పరిపాలనలో పద్నాల్గవ సంవత్సరమందు సన్హెరీబు యూదాపై దండెత్తి, ప్రాకారములుగల్గిన బలమైన పట్టణాలన్నింటిని పట్టుకున్నాడు (యెషయా 36:1). యూదా యొక్క బలమైన పట్టణమైన లాకీషులో వున్న అష్షూరు రాజుకు తాను తప్పకా కప్పము కట్టెదనని హిజ్కియా కబురు చేశాడు. ఆ సమయంలో తాను అపాయంలో ఉన్నాడని అతనికి తెలుసు, పట్టుపడకుండ తప్పించుకోడానికి కూడ అలా చేయవలసివచ్చింది. ఈ సమయంలో హిజ్కియా అష్షూరుపై తిరుగుబాటు చేయడం మాత్రమే కాదు గాని యితరులను కూడ అలాగే చేయమని ప్రోత్సహించినాడు. ఆ సమయంలో ఐగుప్తు ఒక గొప్ప శక్తివంతమైనదిగా అభివృద్ధిలోనికి వచ్చింది. హిజ్కియా కూడ తన ఆపద కాలంలో ఐగుప్తుమీద ఆధారపడడం తప్పనిసరి. ఐగుప్తు ఎంత అభివృద్ధిలోకి వచ్చినా మహాశక్తివంతమైన అష్షూరు ముందు అదెంత. అప్పటివరకు తనకు భయపడుతుంది అనుకున్న శత్రు దేశం ఈ రోజు తనకొక కోరిక రాని కొయ్యగా తయారయింది. రేపోమాపో యితణ్ణి కూడ ఏదో ఒక పట్టణానికి

తీసికొనిపోతారు అంటే అష్షూరు వారు పట్టుకున్న శత్రువులను అలాగే చెరగొనిపోతారు.

సన్హెరీబు హిజ్కియ నొద్దనుండి గొప్పమొత్తంలో జుల్మానా వసూలు చేశాడు, ఆరువందల మణుగుల వెండియు, అరువది మణుగుల బంగారమును, కప్పముగా కట్టించుకున్నాడు (2 రాజులు 18:14). సన్హెరీబు వాటన్నిటిని లెక్కచేయక వెంటనే దండెత్తాడు. యెరూషలేము పురావస్తుల్ని మోసంచేసి మధ్యంలో పెట్టడానికి మరియు త్వరితగతిని పట్టణాన్ని పట్టుకోవచ్చు అనే ఉద్దేశంతో అష్షూరు రాజు తన అధికారంలోని ముగ్గురు ప్రధాన అధికారులను యెరూషలేముకు పంపినాడు. అష్షూరు సైన్యం ఎంతో నిపుణతగలది. ఆ పెద్ద సైన్యం యొక్క ధాటి ముందు ఎవరూ నిలువలేరు. యూదా దాని ముందు ఏపాటిది దాని సైన్యం కొద్దిదే, ఆయుధ సంపత్తి కూడ అంతంత మాత్రమే.

ఏదియెలా యున్నా యూదాకు దేవుడున్నాడు. హిజ్కియా దేవుని మందిరములోనికి వెళ్ళి విమోచనకై మొఱపెట్టియున్నాడు, లోకమంతా నిజమైన దేవుని శక్తిని చూచునట్లు కోరుకున్నాడు (2 రాజులు 19:14-20). దేవుడు అతని ప్రార్థన విని 185,000 అష్షూరు సైనికులను హతమార్చినాడు. యూదాను కాపాడినాడు (2 రాజులు 19:35; 2 దినవృత్తాంతములు 32:21).

హిజ్కియా జీవితం విశ్వాసం గొప్ప ప్రార్థన మీద గొప్ప పాఠాన్ని బోధిస్తుంది. ఈ రోజును గురించి అతని జీవితాన్ని గూర్చి బైబిలు అందిస్తున్న చరిత్రను గమనిస్తున్న మనకు మరికొన్ని ఐదు ప్రాముఖ్యమైన పాఠాలు లభిస్తున్నవి. అవి మన స్వంత జీవితాలకు అనుకరణీయంగా ఆశీర్వాదకరంగా ఉంటాయి.

## 1వ పాఠము: దుష్టత్వం వంశపారంపర్యం కాదు

మొదటిగా దుష్ట వ్యక్తులు మంచి కుమారులను కలిగివుంటారు. మనం చూచినట్లయితే ఆహాజు ఒకడు దుష్టుడైన రాజు. యూదాలోని దుష్టత్వపు రాజులందరిలో మరీ పనికిమాలిన రాజు ఆహాజు అని చెప్పవచ్చు. వారిలో కొందరు దేవుని ఆజ్ఞకు విధేయత చూపడంతో వెనుకబడి నిర్లక్ష్యం చూపించి యుండవచ్చు, కాని ఆహాజు అయితే దేవునిపై తిరుగుబాటు చేశాడు. 2 దినవృత్తాంతములు 28:1-3 చూసినట్లయితే అతడు బయలుకు విగ్రహాలు చేసినాడు, మరియు బెన్‌హిన్నోము లోయలో ధూపమువేశాడు. అంతేకాదు అబద్ధపు దేవుళ్ళకు తన కుమారులను సైతం అగ్నిలో దహించాడు. తన దేశమందంతట నిజ దేవుని ఆరాధనను అంతంగావించి, ప్రతిచోట బలిపీఠాలు కట్టి ఆ తప్పుడు దేవుళ్ళను పూజించడం సరైనదంటూ అమలు చేశాడు (2 దినవృత్తాంతములు 29:7).

ఒకవేళ యితని కుమారుల్లో ఎవరనా పొరపాటున మిగిలి యుంటే అన్య దేవుళ్ళ ఆరాధనలో మునిగిపోయి యుండెడివారు కాని అతని కుమారుడైన హిజ్కియా ఆచార వ్యవహారాలన్నింటికి స్వస్థి చెప్పి, బలిపీఠాలన్నింటిని సర్వనాశనం చేశాడు. నిజ దేవుని ఆరాధించడాన్ని పునరుద్ధరించాడు. యాజకులను ఏర్పాటుచేసి బలియర్పణలను పునరుద్ధరించి దేవాలయాన్ని శుద్ధీకరణ చేశాడు.

హిజ్కియా జీవితంద్వారా మనం నేర్చుకునేదేమంటే, దుష్టులైన వ్యక్తులకు కూడ మంచి కుమారులుంటారు అని. కొందరు పిల్లలు వీరి దుష్ట ప్రవర్తన, నేరాలు, వీటన్నిటినిబట్టి వారి వారి తల్లిదండ్రులను నిందిస్తుంటారు. ఎలాగైతేనేం మనమైతే మనం చేస్తున్న క్రియలకు

బాధితులుగావున్నాం కాని, మన తల్లి తండ్రుల క్రియలను బట్టి కాదు సుమా?

ఈ పాఠంలో మనం నేర్చుకున్నదేమంటే, ప్రతి తండ్రి కూడ వారివారి పిల్లలకు సరైన విలువలు, ప్రత్యేక నడవడి లక్షణాలు అలవర్చి బాధ్యత కనబర్చాలి. ఆరాధించడంలోని అనేక విలువలు తెలియ చేయాలి. దేవునికి సమర్పించుకొని జీవించవలెనని ఏ తల్లిదండ్రులు పిల్లలకు తర్ఫీతు యివ్వరో వారి పిల్లలను దేవునినుండి దూరం చేసిన వారవుతారు. ఏదియేమైనా, తన స్వంత నడవడిని బట్టి తల్లిదండ్రులను నిందించే వారి సాకులను దూరం చెయ్యాలి. యెహెజ్కేలు యిలా వ్రాస్తున్నాడు,

> పాపముచేయువాడే మరణమునొందును; తండ్రి యొక్క దోష శిక్షను కుమారుడు మోయుట లేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దష్టునికే చెందును (యెహెజ్కేలు 18:20).

హిజ్కియా ఈ పరిస్థితులను అధిగమించి బయటపడినాడు. రాజు ఎంతో మంచివాడంటు ప్రభువు గుర్తించాడు.

## 2వ పాఠము: దేవునికి అసాధ్యమైనవనేది లేదు

హిజ్కియా జీవితం ద్వారా మనం నేర్చుకునే రెండవ పాఠం దేవుని యొక్క విమోచనా కార్యం కొద్దిమందితోనేగాని ఎక్కువ మందితోనేగాని చేయ సమర్థుడు. యెరూషలేము ప్రాకారముల మీద కూర్చున్నవారికి సన్హెరీబు సందేశకులను పంపించాడు. వార్తా హోరులను పిలిపించాడు (యెషయా 36). ఈ సందేశకులందించిన సమాచారంలో ఒక విషయాన్ని స్పష్టంగా గుర్తుచేశాడు, అది ఏ దేశమైనా సరే యూదాలోని ఏ పట్టణమైనా సరే వారి శక్తిగల సైన్యం ధాటికి నిలువనే నిలువలేరు అని గుర్తు చేశారు. హిజ్కియా దేవునియందు పూర్తి నమ్మిక గలవాడని గ్రహించియున్న ఈ సన్హెరీబు యొక్క సందేశకులు యింకా యిలా స్పష్టంచేశారు, ఏ దేశంగాని ఏ యితర దేవుళ్ళుగాని తమ గొప్ప శక్తివంతమైన సైన్యంనుండి వారిని విమోచించలేదు అని (2 రాజులు 18:33-35). దీనంతటి వెనుకయున్న ఉద్దేశమేమంటే, యూదా వాసులను భయకంపితులను చేయవలెననియే. ఔను అలా చేయడంలో ద్విగుణీకృతులైనారు.

ఇలా కించపరచడం, భయకంపితులను చేయడం జరిగినంతర్వాత, హిజ్కియా స్పందన ఎలావుందంటే, మనం కూడ మన జీవితంలో పరీక్షలు ఎదురైనప్పుడు మనం ఎలా చెలించిపోతామో ఎలా ప్రవర్తిస్తామో అలాగే అతడు ప్రవర్తించాడు. మొట్టమొదటిగా అతడు దుఃఖ వస్త్రాన్ని ధరించాడు (యెషయా 37:1). మనం కూడ ఏదైనా పరిస్థితిని ఎంతో సీరియస్‌గా తీసుకుంటాం అలాగే "త్వరితగతిని వచ్చి పడబోతున్న అపాయం గురించి హిజ్కియా భయకంపితడైనాడు, అంతేగాక దేవుని నామాన్ని దూషణ పాలు తను చేసినందుకు కూడ మన జీవితాల్లో కూడ ఏదైనా అపాయం ముంచుకొస్తుంటే మనం భయపడతాం లేదా యితరులు మన దేవుణ్ణి తక్కువ చూపుచూస్తే కూడ చాలా బాధపడతాంగదా?

తర్వాత హిజ్కియా యెషయా ప్రవక్తకు కబురుచేసి తానేమి చేయవలెనో తెలుపవలసిందిగా కోరినాడు (యెషయా 37:2-4). ఇలాంటి పరిస్థితుల్లో తానేమి చేయవలెనో అనేదాని కంటె ముందు దేవుని చిత్తమేమిటో తెల్చుకోవడం అతను చేసిన మంచి పని సుమా! ఎంతమంది దేవుని వాక్యం ద్వారా సలహా తీసుకోకుండ అనేక యిబ్బందులకు గురవుచున్నారు, కొన్నిసార్లు

పరిస్థితులు ఎంతో దారుణంగా మారడం మనం గమనిస్తుంటాం దానికిగల కారణమేమంటే దేవుని చిత్తానికి వ్యతిరేకంగా మనం ప్రవర్తిస్తునందువల్లనే సుమా!

మూడవసారి, హిజ్కియా అనుసరించింది ప్రార్థనా విధానం (2 రాజులు 19:15; యెషయా 37:15-20). అతడు ప్రార్థనలోని శక్తిని నమ్మినాడు, వివేచన కోసం దేవుని ప్రార్థించాడు. మొదట్లో అష్షూరీయులు దండెత్తినప్పుడు దేవుని నుండి హిజ్కియాకు వచ్చిన నడిపింపేమనగా, శతృవు పారద్రోల బడతాడు. యూదాను దేవుడు విమోచిస్తాడు అని మాత్రం కాదు (2 రాజులు 19:6, 7; యెషయా 37:6, 7). రెండవ మారు వచ్చిపడిన బెదరింపుల్లో యెషయా యిలా అన్నాడు, గోడమీదకు ఒక్క బాణం కూడ వేయబడకూడదు; అష్షూరువారు తప్పక తిరిగి వెళ్ళిపోతారు (యెషయా 37:33, 34).

విమోచన కొరకు వేచియున్న విధానంలో హిజ్కియాకు అతని తండ్రికి ఎంతో వ్యత్యాసమున్నది. దేవునినుండి వచ్చే విమోచన విడుదలకోసం హిజ్కియా ఎదురుచూచాడు, ఆహాజు, యెషయా 7లో యివ్వబడిన విమోచనను తృణీకరించాడు సుమా! దేవుడు, సన్హెరీబు దాడినుండి యూదాను విడిపించినాడు. దేవుని దూత అష్షూరు దండుపేటలో ప్రవేశించి 185,000 మందిని యూదులను ఒక్క రాత్రియందే హతం చేశాడు (2 రాజులు 19:35; యెషయా 37:36). సన్హెరీబు సిగ్గుతో తలదించుకొని యింటి ముఖం పట్టాడు. తర్వాత అతని కుమారులే అతణ్ణి నిస్రోచ్ ఆలయంలో హతమార్చినారు. ఒక మనిషి సహాయం ద్వారా కాకుండ గొప్ప దేవుని ద్వారానే విమోచన లభించింది. దేవుడొక్కడు మాత్రమే ఈలాంటి విధానంలో విమోచింపగలడు. ఇంత గొప్ప దేవుని శక్తిమంతుడైన మన దేవుణ్ణి కలిగియున్నామన్న సత్యాన్ని మనం ఎరిగియుండాలి. ఆయనయందు విశ్వాసముంచి, ఆయనను సేవించువారిని, ఏదో ఒక మార్గంలో, ఆయన విమోచిస్తుంటాడు.

### 3వ పాఠము: ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది

మూడవదిగా, చూచినట్లయితే ప్రార్థన పరిస్థితులను మార్చుతుంది. దేవుడు చేసిన ఈ వాగ్దానం 2 రాజులు 19:20లో ఉన్నది: “నీవు నా *యెదుట* చేసిన ప్రార్థన ... నేను అంగీకరించియున్నాను” (నొక్కి చెప్పింది నాది; చూడు యెషయా 37:21). ఇప్పుడు ఎవరూ కాదు అనలేని గొప్ప అద్భుతం జరిగింది. అది హిజ్కియా గనుక ప్రార్థించనట్లయితే జరిగేది కానే కాదు. ప్రార్థన యుద్ధాలను మాన్పివేస్తుంది ... అంతేకాదు చరిత్రను కూడ తిరిగిరాస్తుంది. అష్షూరు వారు ధ్వసం చేస్తారంటు ఆహజుకు వాగ్దానమివ్వబడింది (యెషయా 7:18-20). ఇదెలా అనిపిస్తుందంటే, హిజ్కియా గనుక దేవునికి ప్రార్థించనట్లయితే, నాశనం అనునది యిప్పుడు సంభవించేది అని.

తర్వాత సంఘటనలో హిజ్కియా రోగిష్ఠ కావడం ప్రవక్త వచ్చి అతడు మరణమవుతాడని చెప్పడం జరిగింది. హిజ్కియా వెంటనే ప్రార్థించడం, వెంటనే దేవుడు ప్రవక్తను పంపి అతని జీవితం మరో పదిహేను సంవత్సరాలు పెంచాను అని తెలియజేయడం జరిగింది (2 రాజులు 20:1-6; యెషయా 38:5). మనకు గనుక పదిహేను సంవత్సరాలు మన జీవితానికి చేర్చబడతాయి అని తెలిస్తే మనలో ఎంత మందిమి ప్రార్థిస్తాం? ఇంత వరకు క్రీస్తు నామం ఎరుగని వారికోసం మనలో ఎంతమంది ప్రార్థన చేస్తున్నాం లేదా సంఘ పరిచర్య నమ్మకంగా చేయడానికి తిరిగి ప్రారంభం చేయవలసిన వారికోసం మనలో

ఎంతమందిమి ప్రార్థిస్తున్నాం? మనం ప్రార్థనయందు నమ్మక కల్గినయెడల పరిస్థితులను సైతం మార్చివేయుటకు సమర్థుడైనవాడు. ఒక నీతిమంతుడైన వ్యక్తి విశ్వంలోని శక్తిలను సైతం అతని ప్రార్థన ద్వారా అదుపు చేయగలడు (యాకోబు 5:16)! దేవుడు హిజ్కియా ప్రార్థన ఆలకించాడు ఆయన మాత్రమే ప్రత్యుత్తరం యివ్వగలడు.

## 4వ పాఠము: గర్వం నాశనానికి నడుపును

నాల్గవ పాఠంలో వున్న సారాంశము గర్వమనేది మనిషిని మరియు దేశాన్ని కూడ సర్వనాశం చేస్తుంది. హిజ్కియా రోగము గురించి ఆ చుట్టూ ప్రక్కలున్న దేశాలు బహుశా విన్నాయి. అంతేగాక అతడు రోగంనుండి అద్భుతంగా బయటపడడం గురించికూడ వినియున్నారు. హిజ్కియా యూదా అనేక రీతులుగా ఈ కాలంలో అభివృద్ధి చెందినారు. హిజ్కియా రోగము నుండి గొప్పగా భాగుపడినాడని విన్న అనేకమంది రాజులు అతనికి బహుమానములు పంపించి ప్రశంసించారు. బబులోను రాజు కూడ తన వర్తమానికులను పంపిస్తూ వారితో బహుమానములు పంపించాడు, దాంతో హిజ్కియా ఉప్పొంగిపోయి తన సర్వసంపదలను ధనరాసులను వారికి బాహాటంగా బట్టబయలు చేశాడు (2 రాజులు 20; యెషయా 39). వాస్తవానికిది అవివేకపు కార్యమనే కనబడుతుంది, కాని బబులోనులాంటి ఒక శక్తివంతమైన దేశము ప్రధానమైన శతృవుగా ఎదురు తగులుతుంది అన్న వాస్తవం కూడ యిమిడియున్నది.

తన అభివృద్ధినిబట్టి హిజ్కియా దేవుని స్తుతించలేదు. వాక్యమేమి చెబుదుందంటే హిజ్కియా అతిశయంతో గర్వంతో చలించాడు అని (2 దినవృత్తాంతములు 32:25). దేవుని పట్ల కృతజ్ఞతా భావం లేనందువలనను మరియు గర్వాతిశయాలు హిజ్కియా పతనానికి దారితీసింది. ఒక సామెత గుర్తొస్తుంది "నాశనానికి ముందు గర్వం నడచును" అనేది (సామెతలు 16:18ఎ) వాస్తవం. లూకా 12:16-20లోని ధనవంతుడైన వ్యక్తి దీనికి నిదర్శనం. దేవునివలన ఆశీర్వదింపబడిన మనలాంటి వాళ్ళకు ఈ కథ ఒక హెచ్చరిక చేస్తుంది. మన ఆశీర్వాదాలంతటికి కారకుడైన వానికెంతో కృతజ్ఞతతో నిలిచి యివ్వడంలో కూడ దాతృత్వం కల్గి జీవిద్దాం.

హిజ్కియా చేసిన కార్యములను బట్టి అతని రాజ్యం పతనమవునని మరియు అతని సంతానం వేరే దేశములో ప్రభుత్యోద్యోగులగుదురని యెషయా ప్రవచించాడు (39:7). ఆశ్చర్యకరమైన సంగతేమంటే, ఈ ప్రవచనాలు హిజ్కియా జీవిత కాలములో సంభవింపవు గనుక అతడు తృప్తి చెందాడు. హిజ్కియా విడిపింపబడిన తరువాత మునుపటివలె అతడు మంచి రాజు కాదని కొందరంటారు. అది అర్థం చేసుకోవడం కష్టమే కానీ అది మానవ స్వభావం.

## 5వ పాఠము: మంచి అనేది వంశ పారంపర్యం కాదు

ఈ పాఠం ద్వారా మనం నేర్చుకున్నది మంచి వ్యక్తులకు చెడ్డ కుమారులు కూడ ఉంటారని, వాస్తవానికి హిజ్కియా మంచి రాజు కాని ఒక తండ్రిగా మాత్రం అతడు విఫలమైనాడు. అతని కుమారుడైన మనష్షే అతని తాత ఆహాజుకంటే మహా దుష్టుడు. అంతకంటె పరమ దుష్టుడు అని చెప్పాలి (2 రాజులు 21:1-7). మనష్షే తన మంచి

తండ్రి యొక్క అడుగుజాడలల్లో నడవలేదు, ఎంతో విచారం. బబులోను చెరలోయున్నప్పుడు అతడు పశ్చాత్తాపపడినప్పటికి, దుష్టుడైన తాత యొక్క చెడు మార్గంలో నడిచిన వ్యక్తి అని మాత్రం, చెడ్డ పేరు మాత్రం పోలేదు. తాతలు ముత్తాతలు వారి మనవళ్ళ మునిమనవళ్ళమీద వారి ప్రభావం ఉంటుందని గుర్తెరగాలి సుమా! తలిదండ్రులారా మీరెప్పుడూ మంచిచేస్తూ మీ పిల్లలను బైబిల తరగతులకు, ఆదివారం ఆరాధనకు క్రమంగా తీసుకొనివెళ్ళినంత మాత్రాన వారు ఆ విలువలు తమ జీవితాలకు అనువదించుకొని అనుకరిస్తారన్న గ్యారంటి మాత్రం లేదని గ్రహించండి. మంచి తల్లిదండ్రులు లేక మంచి తాత అవ్వలు అంటే ఏదో మంచి పనుల చేస్తుండడం మాత్రమేకాదు మీ మీ పిల్లలకు దేవునిగూర్చి సూచనలివ్వడం ఆయన క్రమశిక్షణలో వారిని పెంచడం అనేది మాత్రం మర్చిపోకండి (సామెతలు 22:6; ఎఫెసీయులకు 6:4).

మనష్షే యొక్క చెడు కార్యాలవలన యూదా సర్వ నాశనం కాబోతుంది అని దేవుడు చేసిన వాగ్దానం ఎంత పెద్దదంటె దాన్ని విన్నవారి చెవులు గింగురుమనునంతగా మ్రోగును (2 రాజులు 21:12-15). చూచారా దేవుడెంత భయంకరమైన వాగ్దానం చేస్తున్నాడో. ఆయన భూమియాకాశములకు సర్వశక్తివంతమైన దేవుడు. ఎవరైతే దేవున్ని ఎరుగరో ఎవరైతే సువార్తకు విధేయులై నమ్మరో వారిపైకి మరెక్కువ నాశనం దిగి రాబోతుంది (2 థెస్సలొనీకయులకు 1:7-9).

ఈ రోజుల వృత్తాంతములవల్ల మనకు లభిస్తున్న పాఠాలను గుర్తుంచుకొని అవి మన జీవితాలపై ఎలాంటి ప్రభావం కల్గియుంటుందో అన్న విషయం గుర్తుంచుకుందాం! మనమెంతో నీతియుక్తంగా జీవిస్తు యితరలను మంచి మార్గానికి త్రిప్పుటకు, అంతే కాదు దేశాన్నే దేవునికి సన్నిహితం చేయుటకు దోహదపడాలి.

# హిజ్కియా యొక్క నీటివూటలు

సన్హెరీబు అష్షూరుపై పరిపాలనకు వచ్చినప్పుడు (క్రీ.పూ. 705లో) రాజ్యమందంతట గొప్ప విప్లవం చెలరేగింది. క్రీ.పూ. 701లో పాలస్తీనా అంతట పెద్ద తిరుగుబాటుకు గురైంది. ఉత్తరాన తూరు ఫెనికేనీయులతో సంబంధబాంధవ్యాలు జరుపుకుంటున్నారు. రెండు ఫిలిష్తీయుల పట్టణ రాష్ట్రాల ఎక్రోను, అష్కెలోనులు తమ పూర్తి శక్తిని కనబరుస్తున్నాయి, ఐగుప్తులోనైతే ఇతియోఫియుడైన షాబాకే తన ఇరువదియైదవ తెగను స్థిర పరచుకొని సహాయమందించడానికి సంసిద్ధంగా ఉన్నాడు. ఉత్తరంగా చూస్తే యూదా ఒక శక్తివంతమైనదిగా నిలిచియున్నది, దాని రాజు హిజ్కియా, అతడు భయంకరమైన ప్రాణాంతకమైన రోగంనుండి యిప్పుడిప్పుడే కోల్కొనియున్నాడు (2 రాజులు 20:1-6). మరో పదిహేను సంవత్సరాలు అతడింకా బ్రతుకుతాడని దేవుడు తనకి వాగ్దానం చేసినందున అతడు కూడ తిరుగుబాటుకు సంసిద్ధుడైయున్నాడు సుమా!

సన్హెరీబు ఒక బలమైన శత్రువుగా ఎదురు నిల్చియున్నారని హిజ్కియా గుర్తించాడు. యుద్ధానికి విస్తృతమైన ఏర్పాట్లు చేసుకున్నాడు. పట్టణ ప్రాకారాలను అతడు మరమత్తు వేయించాడు. నలుదిక్కుల రక్షణను ఎంతో కట్టుదిట్టం చేసుకున్నాడు. ఆయుధ సంపత్తి రెండంతలుగా తయరుచేయించాడు. పురవాసులనందరిని గొప్ప మిలటరీగా తర్ఫీదునిచ్చి సంసిద్ధం చేశాడు (2 దినవృత్తాంతములు 32:1-8).

అతడు చేసుకుంటున్న మిలటరీ యుద్ధసన్నాహాల ద్వారా గొప్ప వివేకవంతునిగా కనుపిస్తున్నాడు; కాని వాస్తవానికి అతడు నీటివనరులను సరఫరా విధానాన్ని స్థిరపరచుకోవడంలో ఒక దిట్టముగా మాత్రమే ఉన్నాడు. అతడు గొప్ప సమూహాన్ని ఏర్పాటు చేసుకుని, ఆ దేశంలోని నీటి బుగ్గలన్నిటిని మూసివేయునట్లు చేశాడు. ఇది సన్హెరీబు సైన్యానికి గొప్ప కలంకమవుతుంది. స్థానికంగా చూచినట్లయితే యెరూషలేములో నీటివనరులు సమృద్ధిగా యుండునట్లు చూడడానికి పనివార్ని నియమించాడు, ఒకవేళ శత్రువు వచ్చిపడినా ఎంతకాలమైనా నీటికి ఆటంకం లేకుండ చూచుకున్నాడు.


యెరూషలేము యొక్క నీటివనరులను తాను దెబ్బతీస్తే వారు లొంగిపోతారు అనుకొని ఆహాజు అనుకున్నాడు. కాని దీని విషయంలో హిజ్కియా మంచి సాంకేతిక (ఇంజనీరింగే) జ్ఞానాన్ని వినియోగించుకొని కట్టుదిట్టం చేశాడు (చూడు 2 రాజులు 20:20; 2 దినవృత్తాంతములు 32:30; యెషయా 22:9-11). మొట్టమొదటిగా, ఒక కొత్త రిజర్వాయరును కట్టించాడు (ఇది సిలోయము అనబడిన కోనేరు, ఒకసారి యేసు ఒక పుట్టిగ్రుడ్డివాడిని యిక్కడికివెళ్ళి కడుక్కోవలసిందిగా పంపించాడు; యోహాను 9:7). ఈ కొలతలుగల కోనేరు రెండు గోడల మధ్య కట్టబడింది (యెషయా 22:11) మరియు అది యిప్పటి మన సందర్శనార్థమై నిల్చియున్నది. ఈ కోనేరు సిద్ధమైన తర్వాత హిజ్కియా పనివారలు అనేక నీటిబగ్గలను ఈ కోనేరుకు పారునట్లు ఆరువందల గజాల దూరంనుండి ఒక టల్నల్ మార్గాన్ని రాతిమార్గంగుండ ఏర్పాటుచేసి రాతి మార్గం చెక్కినారు.

ఈ టల్నల్ ఎప్పుడైతే సిద్ధమైందో ఈ పనంతా అయినతర్వాత హిజ్కియా పాత నీటివనరులనన్నింటిని మూసివేసినాడు, గీహోను అనే నీటిబుగ్గను కూడ పూడ్చివేసి


శత్రువులకు కనబడకుండ చేశాడు.[1]

సూచన

[1]Adapted from William C. Martin, *These Were God's People: A Bible History* (Nashville: Southwestern Co., 1966), 243-44.




**యెరూషలేము**



**పురావస్తు పరిశోధక శాఖ కనుగొన్నది**

క్రీ.శ. 1880లో కొంతమంది కుర్రాళ్ళు సిలోయము కోనేరు దగ్గర (హిజ్కియా) ఏదో వ్రాయబడియున్నట్లు గుర్తించారు. ఇది ఆ ప్రణాళిక ముగించిన వివరాలను కలిగియున్నది. ఐదువేల ఆరు అడుగుల రాయి చెక్కబడియుండుట గమనించారు. ఆ పనివారు ఒకరినొకరు మాటాలడుచుండగా ఎంతో సుళువుగా వినగలరు. చివరి అడుగువరకు వారు చెక్కుచూ సంపూర్ణ ఆనందం పొందినారు. "చెక్కండి చెక్కండి" అన్న మాటలు విన్నారు సుమా! ఈ రోజున కూడ పనివారు చెక్కిన గుర్తులు స్పష్టంగా కనబడతాయి. వారు అక్కడ చదవగల్గింది ఆరు లైనుల మాత్రమైనా ఈ రోజన సిలోయము శిలాఫలకంపై వ్రాసిన వ్రాత ఒక గొప్ప పరిశోధనగా మిగిలిపోతుంది. అదంతా లేదా ఆరు సంవత్సరాల పనిగా గ్రహింపునకొస్తుంది. ఇది హెబ్రీ వ్రాతలు వ్రాయడానికి ఎంతో సహాయకరంగా నిలుస్తుంది.